క్లుప్తంగా

కోదండరామస్వామి ఆలయానికి భూమిపూజ



భూమిపూజలో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల, రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు

పామూరు: మండలంలోని పుట్టంనాయునిపల్లెలో కోదండరామస్వామి నూతన ఆలయానికి సోమవారం భూమిపూజ చేశారు. భూమి పూజలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ పరిశీలకుడు చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పలువురు నాయకులు పాల్గొని పూజలు నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్ పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

సింగరాయకొండ (మర్రిపూడి): ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కొండపి ఈఆర్‌ఓ ఏ. కుమార్ తెలిపారు. సింగరాయకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఎన్నికల సిబ్బందికి జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించారు. తహసీల్దార్ భవానిశంకర్, డిప్యూటీ తహసీల్దార్ తన్నీరు వెంకటేశ్వరరావు, ఎంఈఓ బి. శివన్నారాయణ, ఏఇ కిషోర్, వ్యవసాయాధికారి సుధాకర్, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న కదిరి పార్థసారథి సర్పంచ్, ఉపాధ్యాయులు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని శీలంవారిపల్లికి చెందిన కదిరి వెంకటనరసయ్య, లక్ష్మమ్మ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్2 విద్యార్థులు ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో హెచ్‌యం నాగి తిరుపతయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కదిరి బాబూరావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్థసారది, పాఠశాల డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ ఇరగని చలపతిరావు, సర్పంచ్ షేక్.ఖాదర్‌బీబుజ్జి అభినందించారు. ఉపసర్పంచ్ టి.బాబూరావు, మూరం కాశిరెడ్డి, జక్కం వెంకట్రాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి

మర్రిపూడి: మండల కేంద్రమైన మర్రిపూడి ఎస్సీ కాలనీలో ఓ వ్యక్తి పై ఆకస్మిక దాడిచేసిన సంఘటన ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... స్థానిక ఎస్సీ కాలనీలో కోండ్రు శ్యాంసన్, దాసరి ఇజ్రాయిల్ కుటుంబాల మధ్య గతకొంత కాలంగా మనస్పర్థలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో దాసరి ఇజ్రాయిల్‌తో పాటు వారి కుటుంబానికి చెందిన మరో 5 మంది కోండ్రు శ్యాంసన్‌పై దాడి చేసి గాయ పరిచినట్లు శ్యాంసన్ కుమారుడు చంద్ర స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. శ్యాంసన్‌ను ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శివబసవరాజు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

కొండపి(మర్రిపూడి): ప్రతి ఒక్కరూ అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండడం వలన తమ చుట్టు పక్కల వారిని చైతన్య వంతులుగా చేసి ప్రమాదాలు నివారించవచ్చని కొండపి అగ్నిమాపక శాఖ అధికారి సీహెచ్ వెంకటరావు తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని కొండపి బస్‌స్టాండ్, కామేపల్లి సెంటర్‌లో కరపత్రాలను పంచి ప్రజలకు అవగాహన కల్పించారు. అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసరావు, నాగూర్ వలి, కుమార్, నరసింహరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరం

టంగుటూరు: అగ్ని ప్రమాదాలపై అవగాహన అవసరమని అగ్నిమాపక అధికారి రమణారెడ్డి భాగంగా సోమవారం రెండో రోజు ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్లో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన, కర పత్రాలు పంపిణీ చేశారు. మాక్ డ్రిల్ ఒక్కో ప్రదేశంలో నిర్వహిస్తామన్నారు. బంగారు బాబు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

పామూరు: మండలంలోని బొట్లగూడూరు చెక్ పోస్ట్ వద్ద అక్రమం మద్యం తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఎం సైదుబాబు తెలిపారు. ఆయన వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

10 మద్యం బాటిళ్లు స్వాధీనం

కొండపి (మర్రిపూడి): మండలంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని సోమవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణబాజి బాబు తెలిపారు. చోడవరంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో కలసి దాడి చేశారు. ఈ దాడిలో మద్యం అమ్ముతున్న కాకుమాను రమేష్ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు

- వైఎస్సార్ సీపీ కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ



చింతలపాలెంలో ప్రచారం చేస్తున్న దద్దాల నారాయణ చింతలచెరువు

పామూరు: ప్రతి ఇంటా సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పాలన అందించిన ఏకైక సీయం వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని కనిగిరి అభ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్, పార్టీ కనిగిరి నియోజకవర్గ పరిశీలకుడు చింతల చెరువు సత్యనారాయణరెడ్డి అన్నారు. మండలంలోని నుచ్చుపొద, తిరగలదిన్నె, మోట్రావులపాడు, చింతలపాలెం, గోపాలపురం గ్రామాల్లో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను సైతం పేదల అభ్యున్నతికి అమలు చేసిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నాడు టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో ప్రభుత్వ పథకాలు టీడీపీ వారు కాజేస్తే, నేడు సీఎం జగన్ మోహన్‌రెడ్డి పార్టీ, కులం, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి ఫ్యాన్‌గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యేగా డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, ఎంపీగా డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈసందర్భంగా పలువురు అభ్యర్థి దద్దాలను, పరిశీలకులు చింతలచెరువును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, ఏయంసీ వైస్ చైర్మన్ చాంద్‌బాషా, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మెడబలిమి గురవయ్య, పిన్నిక రత్తయ్య, కందుల శ్రీనివాసరెడ్డి, ఎం దిలీప్, గంధం ఏసురత్నం, జె.గోవిందయ్య, గుంటుపల్లి చెంచురామయ్య, చెనికల శ్రీనివాసులు, నారాయణ, మారంరెడ్డి మాలకొండారెడ్డి, కేతు రమణారెడ్డి, వెంకటరెడ్డి, లక్ష్మిరెడ్డి, షేక్.బారాషరీఫ్, చెరుకుల వెంకటరత్నారెడ్డి, మోహన్‌రావు, వి.సింహాద్రి, సూరిపోగు మాల్యాద్రి, గుడిమెట్ల వేణుగోపాల్, షేక్.గయాజ్, యం.నారాయణరెడ్డి, అనంతరెడ్డి, యాటా రాఘవేంద్ర, రంగారెడ్డి, బాలిరెడ్డి, ఖాజావలి, తాతిరెడ్డి నర్సారెడ్డి, వినోద్‌రెడ్డి, చెరుకుపల్లి రత్నారెడ్డి, అంచూరి సత్యంరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే పేద వర్గాల అభ్యున్నతి జరిగిందని జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. మండలంలోని చీర్లదిన్నె, నల్లారెడ్డిపల్లి పంచాయతీల్లో పార్టీ శ్రేణులు, నాయకులతో సమావేశం నిర్వహించి, అనంతరం గడప గడపకు వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందచేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేనన్నారు. టీడీపీ హయాంలో పచ్చ చొక్కాల వారికే సంక్షేమ పథకాలు దక్కేవని గుర్తు చేశారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ సంక్షేమ పథకాలు మళ్లీ కొనసాగాలంటే సంక్షేమ లబ్ధిదారులంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణ యాదవ్‌ను ఎమ్మెల్యేగా, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శులు మర్తాల వెంకటేశ్వరరెడ్డి, పోలక సిద్దారెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు శ్రీహరిరెడ్డి, సంగటి మహేంద్రా, సర్పంచ్‌లు రవి, మూలే గోవిందారెడ్డి, నారాయణరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, కొప్పర్తి నారాయణరెడ్డి, ముంగర ఆదాం, మార్తాల చిన గురుస్వామి, పాముల వెంకట సుబ్బయ్య, ద్వారశీల పెద వెంకటరెడ్డి, కొప్పర్తి కొండారెడ్డి, అట్లా భాస్కర్‌రెడ్డి, రామచంద్రప్ప హైజాక్, ముంగర చిన్న నారాయణ, చెన్నూరు చెన్నయ్య, మహేష్, గృహ సారథులు పాల్గొన్నారు.



తిరగలదిన్నెలో ప్రచారం



హనుమంతాపురంలో ఎన్నికల ప్రచారం



గడప గడప ప్రచారంలో జడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఎంపీపీ ప్రకాశం

హనుమంతునిపాడు: జగనన్నతోనే ప్రతి పేదవానికి న్యాయం జరుగుతుందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి అన్నారు. మండలంలోని హనుమంతాపురం పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తానిగుండాల తిరుపతరెడ్డి, సర్పంచ్ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, చింతల చెరువు సూర్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ నారాయణస్వామి, ఉపసర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, బీసీ సెల్ సంఘ నాయకులు కేతిబోయిన వెంకటకాశయ్య, కలుకూరి చిన్న, రమణయ్య, సుందరం, పప్పుల నారాయణరెడ్డి పాల్గొన్నారు.



కూచిపూడిలో మంత్రి సురేష్‌కు స్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

మర్రిపూడి: వచ్చే నెల 13 న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో శాసనసభ్యునిగా ఒక్క అవకాశం ఇస్తే కొండపి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడుపుతానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గార్లపేట, కూచిపూడి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో సోమవారం పల్లెపల్లెకు సురేష్ సిద్ధం కార్యక్రమంలో మాట్లాడారు. జగనన్న ప్రభుత్వంలో కుల,మత, ప్రాంత, పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమ ఫలాలు అందించారన్నారు. 5 ఏళ్లలో 130 సార్లు బటన్ నొక్కి డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో చెప్పుకో దగ్గ ఒక్క పథకం అయినా చూపగలదా అని ప్రశ్నించారు. చంద్రబాబు కులాల మధ్య చిచ్చు పెడుతూ కుల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రుణమాఫీ చేస్తానని చేయలేక ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయిన చంద్రబాబును ప్రజలు నమ్మబోరన్నారు. చంద్రబాబువి నిలకడలేని మాటలన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొద్దాలి మల్లికార్జున, బోగసముద్రం విజయభాస్కర్ రెడ్డి, మాకినేని సుధారాణి వెంకట్రావు, బోద రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, ఇనుకొల్లు సుబ్బారెడ్డి, బీవీ భాస్కర్‌రెడ్డి, బొగ్గుల శ్రీనివాసరెడ్డి, ఏ. కొండారెడ్డి, డి. నరసింహారావు, ఏ. వెంకట్రావు, ఎనిమిరెడ్డి సిద్దారెడ్డి, ఉస్తేలమూరి చెన్నారెడ్డి, మాచేపల్లి చినకోటమ్మ, శ్రీధర్ రెడ్డి, ఈర్ల కామయ్య, వెంకటేశ్వరరెడ్డి (సిద్దయ్య), యు. బాలచెన్నారెడ్డి, యు. కొండారెడ్డి, ఎండేల ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

రాములమ్మకు నివాళి



మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్



సులోచన మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

కొండపి (మర్రిపూడి): మండలంలో గుర్రపడియలో అనారోగ్యంతో మృతి చెందిన మేడిద రాములమ్మ మృతదేహానికి సోమవారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ అభ్యర్థి సురేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. సర్పంచ్ ఆళ్ళ సుజాత, ఆళ్ళ శ్రీనివాసుల రెడ్డి, బచ్చల కోటు , వెంకట్, తదితరులున్నారు.

పురిణి సులోచనకు నివాళి

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలం ఊళ్లపాలెం ఎంపీటీసీ-1 పురిణి శ్రీనివాసులరెడ్డి తల్లి సులోచన సోమవారం అనారోగ్యంతో మరణించింది. ఈ విషయం తెలిసిన మంత్రి ఆదిమూలపు సురేష్ ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి శ్రీనివాసులరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పలు విభాగాల నేతలు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, బత్తుల సుప్రజ, సామంతుల రవికుమార్‌రెడ్డి, కాళహస్తి వెంకారెడ్డి, పాకనాటి సుబ్బారెడ్డి, పులగం నారాయణరావు, పాకనాటి రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

108 మద్యం సీసాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలతో ఒంగోలు ఈఎస్ రవికుమార్

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ సెబ్ సర్కిల్ పరిధిలోని జరుగుమల్లి మండలం నర్సింగోలులో బెల్టుషాపు నిర్వహిస్తున్న ఎండ్లూరి మాల్యాద్రి వద్ద 108 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఒంగోలు ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎస్. రవికుమార్ తెలిపారు. సింగరాయకొండ సెబ్ సర్కిల్ కార్యాలయంలో సోమవారం వివరాలను వెల్లడించారు. ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్, జేడీ కె. నాగేశ్వరరావు ఆదేశాల ప్రకారం సింగరాయకొండ సెబ్ సిబ్బంది, ఒంగోలు డీటీఎఫ్ సిబ్బంది ముందస్తు సమాచారంతో గ్రామంలో చికెన్ షాపు నిర్వాహకుడు మాల్యాద్రి బెల్టుషాపు పై దాడిచేసి మద్యం బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామన్నారు. కందుకూరు లోని విక్కిరాలపేట రోడ్డులో గల మద్యం దుకాణానికి చెందిన సేల్స్‌మెన్‌లు గోసు లవకుమార్, తోట అశోక్‌కుమార్ సహకారంతో మద్యం సీసాలు తీసుకుని అమ్ముతానని తెలిపారన్నారు. అలాగే రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని కోర్టుకు హాజరుపరచనున్నట్లు వివరించారు. సెబ్ సీఐ ఆర్. నరహరిరావు, ఎస్సై సీహెచ్ దయాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలోకి 30 కుటుంబాలు



కండువాలు కప్పి పార్టీలో చేర్చుకుంటున్న దద్దాల

పామూరు: మండలంలోని పాతరేణిమడుగులో సోమవారం రాత్రి గద్దే మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. పార్టీలో చేరిన మోడి నరేంద్ర, శ్రీను, రమణయ్య, వెంకటేశ్వర్లు, పెదవెంకటేశ్వర్లు, అరవ మహేంద్ర, వల్లూరి రసూల్, బాబు, ఖాజారంతుల్లా, కొల్లూరి పెదహజరత్తయ్య, మాదాల తిరుపాలు, వినోద్, సాయి, రమణయ్య, చినమాలకొండయ్య, బంకా శ్రీను, మస్తాన్, మేకల నారాయణ, వెంకటేశ్వర్లు, నవీన్, ముచ్చు సాయి, కొనికి చినవెంకయ్య, పెదవెంగయ్య, మాల్యాద్రి, నాగేష్, చినకొండయ్య, పెదకొండయ్య, రత్తయ్య పార్టీలో చేరారు.

సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రామన మహాలక్ష్మి

వెలిగండ్ల: సమస్యల పరిష్కారంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ రామన మహాలక్ష్మి, జెడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ, జెడ్పీటీసీలు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. దోమల వ్యాప్తి చెందకుండా సైడుకాల్వలు, రోడ్లపై ఉన్న మురికిగుంతలను తొలగించాలన్నారు. ఎండతీవ్రతపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పంచాయితీరాజ్, పశుసంవర్ధక శాఖ అధికారులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ టి.మేరిపుష్ప, మండల పరిషత్ ఏఓ షేక్ మహబూబ్‌బాషా, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పొగాకు అత్యధిక ధర రూ. 245



వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి

కొండపి (మర్రిపూడి): స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో సోమవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 245 పలికింది. వ్యాపారులు అయ్యపరాజు పాలెం, నరసరాజు పాలెం, పెద్దకండ్లగుంట గ్రామాలకు చెందిన రైతులు 950 బేళ్ళను తీసుకొని రాగా 776 బేళ్ళు కొనుగోలు చేయగా, 174 బేళ్ళను వివిధ కారణాలతో తిరస్కరించారు. గరిష్ట ధర రూ. 245, కనిష్ట ధర రూ. 220, సరాసరి ధర రూ. 228.29 పలికింది. వేలంలో 18 మంది వ్యాపారులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలో శుక్రవారం జరిగిన వేలంలో పొగాకు అత్యధిక ధర రూ. 240 పలికిందని పొగాకు వేలం నిర్వహనాధికారి శ్రీనివాసరావు. కె. ఉప్పలపాడు క్లస్టరు గ్రామాలకి చేందిన రైతులు 1008 బేళ్ళను వేలాని తీసుకురాగా వాటిలో 921 కొనుగోలు జరిగగా, 89 బేళ్ల తిరస్కరణ జరిగాయి. గరిష్ట ధర రూ. 240 కాగా, కనిష్ట ధర రూ. 220 పలకగా, సరాసరి రూ. 229. 91 ధర పలికింది. 32 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు

సీఎస్‌పురం(పామూరు): మండలంలో ఎక్కడా తాగునీరు సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఏకునాంపురం, చెర్లోపల్లి, పంది ళ్లపల్లి, సీఎస్‌పురంతోపాటు పలుగ్రామాల్లో నీటి ఎద్దడి నెలకొందని ఎంపీటీసీలు బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల రాములమ్మ, మితికాల ప్రభావతి, బత్తుల రమాదేవి, పాతర లలితమ్మలు సమావేశం దృష్టికి తీసుకురాగా, తక్షణం నీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌ను ఆదేశించారు. దీనిపై ఏఈని వివరణ కోరిన ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని 20 గ్రామాలకు వచ్చే మే నుంచి అత్యవసరం కింద ట్యాంకర్లద్వారా నీటి సరఫరా చేసేందుకు రూ.68 లక్షల మంజూరయ్యాయని నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నల్లమడుగుల ఎస్టీకాలనీలో విద్యుత్‌తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని ఎన్ని సార్లు చెప్పినా విద్యుత్‌శాఖాధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీటీసీ ముడుమాల రాములమ్మ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. బోయమడుగుల ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వెంకటాయ చెరువులో 3 సర్వీసుల ఏర్పాటుచేసేందుకు డీడీలు చెల్లిస్తే అధికారులు రెండు సర్వీసులు మాత్రమే వేశారని, మరో సర్వీసు పూర్తిచేయపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై ఎంపీపీ మాట్లాడుతూ తక్షణం నల్లమడుగుల ఎస్టీకాలనీ, వెంకటాయచెరువులో విద్యుత్ సమస్య పరిష్కరించాలని లైన్‌మెన్‌ను ఆదేశించారు. ఎంపీపీ మాట్లాడుతూ వేసవిదృష్ట్యా పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా నీటి సమస్య ఉంటే తమదృష్టికి తేవాలన్నారు. విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.

ప్రభుత్వ నూతనంగా రాయితీపై అందిస్తున్న సోలార్ విద్యుత్‌కోసం ఆసక్తి ఉన్న వారు దరఖాస్తుచేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. సమావేశానికి గైర్హాజరైన వివిధ శాఖలవారిపై చర్యలకు సిఫార్సు చేయాలని, అర్హులందరికీ పథకాలు వచ్చేలా చూడాలని ఎంపీపీ ఆదేశించారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, ఎంపీడీఓ జి.కృష్ణయ్య, ఎంపీటీసీలు యం.రాములమ్మ, యం.ప్రభావతి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, బత్తుల రమాదేవి, పాతర లలితమ్మ, సర్పంచ్‌లు బొట్లా చిరంజీవి, షేక్.ఖాదర్‌బీబుజ్జి, వై.ప్రవీణ్‌కుమార్, చీర్లదిన్నె రాధ, వివిధ శాఖల అధికారులు డాక్టర్ సందిరెడ్డి మురళి, హెచ్‌ఓ కుసుమ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కే.దేవకపావరం, పలువురు పాల్గొన్నారు.

వలంటీర్లు మూకుమ్మడి రాజీనామా



హెచ్‌ఎంపాడులో రాజీనామా చేసిన వలంటీర్లు

హనుమంతునిపాడు: మండలంలో 40 మంది వలంటీర్లు మూకుమ్మడిగా రాజీనామా పత్రాలను ఎంపీడీఓ కె.లలితకు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మేము స్వచ్ఛందంగా రాజీనామాలు చేశామన్నారు.

సీఎస్‌పురం(పామూరు): మండలంలో 17 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. రాజీనామాలను ఎంపీడీఓ జి.కృష్ణయ్యకు అందజేశారు.

కనిగిరి రూరల్: మండలంలోని పలు గ్రామాలకు చెందిన పది మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మండలంలోని గోసులవీడుకు చెందిన 5గురు, ఎన్ గొల్లపల్లికి చెందిన 1, వంగపాడు చెందిన ఇద్దరు, చిన అలవలపాడుకు చెందిన 1, యడవల్లికి చెందిన ఒకరు వలంటీర్ సోమవారం తమ రాజీనామా పత్రాలను ఎంపీడీఓ బీ మహేష్ బాబుకు అందచేశారు.

మానవత్వం చాటుకున్న దద్దాల



క్షతగాత్రున్ని ఆటోలోకి ఎక్కిస్తున్న దద్దాల

పామూరు: వైఎస్సార్ సీపీ కనిగిరి భ్యర్థి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే.. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని మోట్రావులపాడువద్ద ప్రచారం నిర్వహించి కారులో వస్తున్నారు. ఇంతలో మోట్రావులపాడు, గోపాలపురం మధ్య బైక్‌పై వస్తున్న యువకుడు ఆర్.జస్వంత్ బైక్ అదుపుతప్పి పోల్‌ను ఢీకొని కిందపడి గాయాలపాలయ్యాడు. వెంటనే కారు ఆపిన దద్దాల నారాయణయాదవ్ ఆయనతో పాటు పార్టీ నాయకులతో కలిసి క్షతగాత్రుని ఆటోలోకి ఎక్కించి కొంత నగదు ఇచ్చి పామూరు వైద్యశాలకు తరలించి 108కు సమాచారం ఇచ్చారు. మార్గమధ్యంలో క్షతగాత్రుని ఆటోలోంచి 108లోకి ఎక్కించారు. ప్రథమ చికిత్స అనంతరం డాక్టర్ల సలహా మేరకు క్షతగాత్రుని కనిగిరికి తరలించారు. మానవత్వం చాటుకుని తమబిడ్డ జస్వంత్ ప్రాణాలు కాపాడిన డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌కు, క్షతగాత్రుని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.